



బివిడి ప్రసాదరావు

# భయము

## కథలు

Copyright © by

**B.V.D. Prasada Rao**

**(prao.bvd@gmail.com)**

All rights reserved.

-(oOo)-

**This eBook**

**published & distributed by**

**Online Book Store**

**Kinige**

**Digital Technologies Pvt. Ltd.**

**www.kinige.com**

***

# రచయిత మాట

భయము ... ఇది ఎప్పుడు, ఎలా, ఏ రూపమున ఎదురవుతుందో ... చెప్పడము కాస్తా తికమక ఐనా ... పిసరంత మంది మినహా, ఇది ప్రతి వారినీ అల్లాడిస్తోంది, ఆట పట్టిస్తోంది ... అట్టివే నా భయము కథలు ... చదవండి ... ఒక్క మారు ఉలిక్కి పడండి ... మరో మాటు ఉక్కిరి బిక్కిరవ్వండి ... మరు పిమ్మట ఆలోచించండి ...

- బివిడి ప్రసాదరావు

***

# రచయిత గురించి

**పూర్తి పేరు**

**బత్తుల వెంకట దుర్గా ప్రసాదరావు**

**ప్రదేశము**

**పార్వతీపురం, విజయనగరము జిల్లా, ఆంధ్ర ప్రదేశ్, ఇండియా**

**రచయిత తెలుగు బ్లాగ్**

**http://www.bvdprasadarao-pvp.blogspot.com**

***

# ఆ వెంబడి

## (నవ్య వార పత్రిక)

## (4-11-2009)

సెల్ 'వైబ్రేషన్స్' తో బైక్ నాపి ఒక పక్కగా నిలిచాడు రవిచంద్ర.

"హలో" అన్నాడు - ఆ 'ఇన్ కమింగ్ నెంబరు' ఎవరిదై ఉంటుందో అన్న మీమాంసతో.

అటు ... ఆడ గొంతు ... విని మరింత ఆశ్చర్య పడ్డాడు.

"హలో" అన్నాడు మళ్లీ.

"మోర్నింగ్ వింద్రా" అటు ఆమె తిరిగి అంది.

"ఎవరు" అనడగ్గలిగాడు రవిచంద్ర.

"జస్ట్ షటప్" అంది అటు ఆమె. అంతలోనే గలగలా నవ్వింది.

"ఏమిటీ ... ఎందుకా నవ్వు"

"లేకపోతే ... నా గొంతు ... అందులో నా 'పలకరింపు' ... విని, 'ఎవరూ' అంటావేమిటి" అంది ఆమె మరి కాస్తా చిరాగ్గా. ఆ వెంటనే, "ఫోజా" అంది.

రవిచంద్ర తడబడుతున్నాడు.

'తనను, 'వింద్రా' అని పిలిచేది ... ఒక్కరే ... ఆ ఒక్కరు ... 'యస్వీఆర్' కదా!' అనుకున్నాడు, అప్పుడే.

"నువ్వు రవిచంద్రవే కదూ" అటు నుండి చటుక్కున ప్రశ్న దూసుకు వచ్చింది.

"అవును" అన్నాడు రవిచంద్ర చిన్నగా కదిలి.

"మరి ... ఏం ఒళ్లు ఎలా ఉంది. ఇంతకీ ఎక్కడ ఉన్నావు?" - అటు ఆమె గబగబా మాట్లాడుతోంది.

రవిచంద్ర మాట్లాడలేక పోతున్నాడు.

"గోలగా ఉంది. దార్లో ఉన్నట్టు ఉన్నావు. త్వరగా ... నేరుగా రా ఇక్కడకు." చెప్పింది ఆమె.

"ఎక్కడకు" ఆయోమయంలో పడ్డాడు రవిచంద్ర.

"ఈ రోజు నీకు ఏమైంది. నువ్వేగా షార్ప్ టెన్ఓ క్లాక్ కి ఇక్కడ నన్ను వచ్చి కలుస్తానని చెప్పి, నన్ను ఇక్కడకు వచ్చి ఉండమన్నావు. పావు గంట నుండి వేచి వున్నాను..."

"ఎవరండి మీరూ!?" - ఎట్టకేలకు అడిగాడు రవిచంద్ర.

"మీరూ! బాబోయ్ అదెవతి? నేను కాక మరో గర్ల్ ఫ్రెండా నీకు." - దబాయింపుగా ఉంది అటు ఆమె గొంతు.

"ఆఁ. అబ్బే ... నాకు గర్ల్ ఫ్రెండ్సా ... అస్సలు లేరు. మీరు ఎవరో తెలియడం లేదు" చెప్పాడు రవిచంద్ర తడబడుతూ.

"మరి నేనెవరైతే? నీకు ఈ రోజు ఏం పట్టింది!" రుసరుస లాడుతోంది అటు ఆమె.

"ముందు మీరు ఎవరో చెప్పండి" విసురుగా అడిగాడు రవిచంద్ర.

'ఎవరీమె! ఎందుకిలా ఆట పట్టిస్తోంది?' ... 'ఆట ... ఆట పట్టించడం ... అవును ... ఇలా నన్ను

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Bhayamu+Kathalu**

* * *